
అభివాదం చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- జూన్ 15న చలో సచివాలయం

పంజాగుట్ట, మే 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి, జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జనసభ, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వివిధ ప్రజా, కుల, విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. ఈనెల 22న జిల్లా కేంద్రాల్లో నిరసనలు, సదస్సులు, రౌండ్‌టేబుల్ సమావేశాలు, 25న తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, సర్పంచ్, ఎంపీపీ, జెడ్పీటీసీలకు వినతిపత్రాలు ఇస్తామని, జూన్ 8న చలో ఇందిరాపార్కు బీసీల మహాధర్నా, జూన్ 15న చలో సచివాలయం, అమరవీరుల స్థూపం నుంచి లక్షలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బీసీ సమాజ్ రాష్ట్రఅధ్యక్షుడు సంగెం సూర్యారావు, మున్నూరుకాపు సంఘం నాయకులు పురుషోత్తంపటేల్, టీ-జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, వివిధ సంఘాల నాయకులు లింగంశాలివాహన, మధుయాదవ్, మల్లేష్ యాదవ్, హరికృష్ణయాదవ్, రాజు, మల్లేష్, సంతోష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- జూన్ 5 నుంచి మాదిగ జన జాతర సభలు

పంజాగుట్ట, మే 18(ఆంధ్రజ్యోతి): మంద కృష్ణమాదిగ అంటున్నట్లు మాదిగలకు ఏడు శాతం కాదు, జనాభా దామాషా ప్రకారం 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మాదిగ సంఘాల జేఏసీ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ, మాదిగ సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మాదిగ జాతిని అప్రమత్తం చేసేందుకు జూన్ 5నుంచి ఉమ్మడి పది జిల్లాల్లో మాదిగ జన జాతర సభలు నిర్వహిస్తామని తెలిపారు. సమగ్ర కులగణన జరిపి, జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు జి.యాదయ్య నర్సింగరావు, వి.చంద్రశేఖర్, బొంకూరి సురేందర్, మైస ఉపేందర్, ఎల్లేష్, కె.వంశీ, యాదన్న, జి.మల్లికార్జున్, డాక్టర్ వీరేందర్, యాదయ్య, సురేష్ పాల్గొన్నారు.

వైన్‌షాపులో యువతి హల్‌చల్

యూసుఫ్‌గూడ, మే 18(ఆంధ్రజ్యోతి): మద్యం షాపులో ఓ యువతి హల్‌చల్ చేసిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సాయినాథ్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి 10.30గంటల సమయంలో ఓ యువతి మరి కొందరితో మధురానగర్‌లోని మధురా వైన్స్ షాపునకు వెళ్లింది. అక్కడ సిబ్బందితో గొడవపడి ఆవేశంతో ఊగిపోతూ షాపులోకి చొరబడి మద్యం సీసాలను పగుల కొట్టింది. అంతేకాకుండా కౌంటర్ ర్యాక్ వద్ద గోల చేసింది. ఈలోపు సిబ్బంది 100కు డయల్ చేయగా.. మధురానగర్ పెట్రోలింగ్‌లో ఉన్న పోలీస్ సిబ్బంది డీఎం బాషా, నాగరాజు వైన్‌షాపు వద్దకు చేరుకున్నారు. అప్పటికే షాపులో కేకలు వేస్తూ హల్‌చల్ చేస్తున్న యువతిని పోలీసులు వీడియో తీసేందుకు ప్రయత్నించారు. అది చూసిన ఆ యువతి పోలీసుల మీద కొచ్చి సెల్‌ఫోన్, ట్యాబ్‌లను లాక్కుని పగులకొట్టే ప్రయత్నం చేస్తూ వారిపై గోళ్లతో గీకుతూ నానా రభస చేసింది. ఎట్టకేలకు వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన పబ్‌పై కేసు

బంజారాహిల్స్, మే 18(ఆంధ్రజ్యోతి): నిబంధనలు ఉల్లంఘించిన పబ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీనగర్‌కాలనీ టాస్ పార్టీ హౌస్ నుంచి ఈనెల 17న పెద్ద శబ్దాలు వస్తున్నాయని పోలీసులకు ఫిర్యాదులు అందడంతో తనిఖీలు చేపట్టగా నిబంధనలు ఉల్లంఘించి సంగీతం పెట్టినట్టు తేలింది. ఎమ్యూజ్‌మెంట్ లైసెన్స్ లేకుండానే సంగీతం పెడుతున్నట్టు తేలింది. టాస్ మేనేజర్ అద్వేష్ కుమార్ ఉపాధ్యాయపై బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగం ఇప్పిస్తామని మోసం

యూసుఫ్‌గూడ, మే 18 (ఆంధ్రజ్యోతి): సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మంచిర్యాల జిల్లాకు చెందిన పి.మహేష్ ఉద్యోగం కోసం నగరానికి వచ్చి మధురానగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఇతడికి అమీర్‌పేట కోచింగ్ సెంటర్ వద్ద వెంకటేష్ అనే వ్యక్తి ద్వారా వై.సాయి తేజ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 2లక్షలు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తానని సాయితేజ చెప్పాడు. అది నమ్మిన మహేష్ రూ.1.5లక్షలు నగదు ఇచ్చాడు. అంతే కాకుండా తన స్నేహితులతో కూడా డబ్బు ఇప్పించాడు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకపోగా ఫోన్‌లు చేస్తుంటే తీయడం లేదు. దీంతో సాయి తేజ తండ్రి మల్లికార్జున్‌కు ఫోన్ చేశారు. అతను పోలీసులకు ఫిర్యాదు చేయొద్దని ఆ డబ్బు నేను తిరిగి ఇస్తానని చెప్పాడు. ఎంతకీ డబ్బు ఇవ్వకపోవడంతో మోసపోయామని గ్రహించి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మానసిక వైద్యుడి ఇంట్లో రూ. 20 లక్షలు చోరీ

బంజారాహిల్స్, మే 18(ఆంధ్రజ్యోతి): మానసిక వైద్యుడి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు రూ. 20 లక్షలు చోరీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్-52లోని డాక్టర్ అశోక్‌కుమార్ అలిమ్‌చందని అపోలో ఆస్పత్రిలో మానసిక వైద్యుడిగా పని చేస్తున్నారు. ఈనెల 17న ఆయన బయటకు వెళ్లి సాయంత్రం తిరిగొచ్చేలోగా బెడ్‌రూంలోని అలమారా తెరిచి ఉంది. పరిశీలించగా రూ. 20 లక్షలు కనిపించ లేదు. వైద్యుడి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

33 బైక్‌లు సీజ్

యూసుఫ్‌గూడ, మే 18(ఆంధ్రజ్యోతి): మధురానగర్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో నిబంధనలు పాటించని 33 ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ బాలరాజ్ ఆధ్వర్యంలో శనివారం కార్మికనగర్ ప్రాంతంలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు నిర్వహించారు. నెంబర్‌ప్లేట్లు లేని వాహనాలు, లైసెన్స్‌లేని వాహనాలు, త్రిపుల్ రైడింగ్ తదితర వాహనాలపై మొత్తం 33 వాహనాలు సీజ్ చేశారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు

పరిశోధనాత్మకంగా ఆలోచించాలి

- ఐఐఎంసీలో ముగిసిన జాతీయ సదస్సు


జాతీయ సదస్సులో ప్రొఫెసర్ చెన్నప్ప, తదితరులు

ఖైరతాబాద్, మే 18(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పరిశోధనాత్మకంగా ఆలోచిస్తూ ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగాధిపతి ప్రొఫెసర్ చెన్నప్ప పేర్కొన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు శనివారం ముగిసింది. విద్యా సాంకేతికత, పరిశోధనలో సమగ్రాభివృద్ధి ద్వారా ప్రపంచ అవకాశాలు అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో చెన్నప్ప మాట్లాడుతూ.. విషయ పరిజ్ఞానం కోసం పుస్తక పఠనం చేయాలని, విద్యలో సాంకేతికత అనేది నేటి తరంలో అనివార్యమైందని అన్నారు. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ... విద్యార్థులు విలువలతో కూడిన పరిశోధనలు చేయాలన్నారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో 53 పరిశోధనా పత్రాలను సమర్పించగా, పరిశోధనా పత్రాలతో కూడిన వ్యాసాల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్, కన్వీనర్ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేటలో..

అమీర్‌పేట, మే 18(ఆంధ్రజ్యోతి): భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీపై ఇన్నోవేషన్ యూనివర్సిటీ ఈ నెల 17, 18వ తేదీల్లో పరిశోధనలో సృజనాత్మకత, ఆవిష్కరణలపై 3వ అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. అమీర్‌పేటలోని హోటల్ ఆదిత్య పార్క్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సీడీఏసీ సెంట ర్ హెడ్ డాక్టర్ లక్ష్మీ ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో పరిశోధనలో సృజనాత్మకతను చేర్చడం, సీడీఏసీ విధుల గురించి వివరణాత్మకంగా లక్ష్మీ ఈశ్వర్ ప్రసంగించారు. అనంతరం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ మాజీ డైరక్టర్ విశ్వనాథ్ నాయక్ మాట్లాడుతూ... ఇంజనీరింగ్, అనుబంధ రంగాల్లోని సమస్య పరిష్కార సాంకేతికతల గురించి వివరించారు. బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ చాన్స్‌లర్ డాక్టర్ రూపా వాసుదేవన్ వినూత్న ఉత్పత్తులు, వాటి ప్రక్రియలకు దారితీసే ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనల గురించి ప్రతినిధులకు వివరించారు. ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ నాగజ్యోతి ప్రతినిధులకు స్వాగతం పలికి విద్యార్థులు, అధ్యాపకులలో పరిశోధన, ఆవిష్కరణలను బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం ఎలా పోత్సహిస్తోందో దాని గురించి వివరించారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ పేపర్ ప్రజెంటర్లకు అవార్డులు, ప్రతినిధులకి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.


ఉత్తమ పేపర్ ప్రజెంటర్లకు అవార్డులు, ప్రతినిధులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నిర్వాహకులు


జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఉప కులపతి విజ్జులత

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

ఖైరతాబాద్, మే 18(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతికతను అవసరమైన మేరకే వినియోగించుకోవాలని, యువత, విద్యార్థులు సోషల్ మీడియాకు వీలైనంత దూరంగా ఉండాలని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ విజ్జులత అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల 60వ వార్షికోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన విజ్జులత మాట్లాడుతూ.. సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాల్సిన యువత గంటల తరబడి సామాజిక మాధ్యమాల్లో గడపడం సరికాదన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సి.రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని అన్ని కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను వెలికితీసి వాటికి మెరుగులు దిద్దితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో హెల్ప్‌డెస్క్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ ఎన్.సిద్దోజీరావు, కళాశాల అసోసియేట్ డీన్, డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు.


సాంస్కృతిక ప్రదర్శనలిస్తున్న విద్యార్థినులు

రోడ్డుపై చెత్త వేయొద్దు


మాట్లాడుతున్న డీఎంసీ సేవా ఇస్లావత్

బంజారాహిల్స్, మే 18(ఆంధ్రజ్యోతి): గృహ వ్యర్థాల(చెత్త)ను ఎక్కడ పడితే అక్కడ పడేస్తే పర్యావరణం పాడవుతుంది. ఇంటి వద్దకు వచ్చే చెత్త ఆటోలలో వేయాలనే విషయం అందరికీ అర్థం అయ్యేలా జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్‌కు ప్రణాళిక చేస్తోంది. ఈ స్పెషల్ డ్రైవ్‌లో పారిశుధ్య కార్మికులతో పాటు పొదుపు సంఘాల వారు కూడా పాలుపంచుకోనున్నారు. ఈ విషయమై శనివారం యూసుఫ్‌గూడ హమ మూద్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యూసుఫ్‌గూడ సర్కిల్-19 డీఎంసీ సేవా ఇస్లావత్ పాల్గొని పారిశుధ్య కార్మికులు, పొదుపు సంఘాలు సమన్వయంలో ఎలా విధులు నిర్వహించాలో వివరించారు. సర్కిల్ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి చెత్తను చెత్త ఆటోలో వేసేలా వివరించాలని, అదే విధంగా చెత్త కుప్పల వద్ద ఉదయం 5గంటల నుంచి సిబ్బంది ఉండి చెత్త వేసేవారిని గుర్తించి వారికి వివరించి చెప్పాలని, అప్పటికీ వినని వారికి రూ.1000 నుంచి రూ.10,000 వరకు జరిమానా వేయాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమం ఏఎమ్ఓహెచ్ కవిత, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్ కిషన్, సానిటరీ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్‌ల పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు తెలిపారు.


గీతాలు ఆలపిస్తున్న కళాకారిణి

అన్నమయ్య స్వరార్చన

మాదాపూర్, మే 18(ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో అన్నమాచార్య భావనా వాహిని అధ్యక్షులు, పద్మ అవార్డు గ్రహీత డాక్టర్ శోభా రాజు సారథ్యంలో అన్నమయ్య స్వరార్చనలో భాగంగా శనివారం విష్ణు సహస్రనామం, లక్ష్మీదేవి అష్టోత్తరం, అన్నమయ్య అష్టోత్తరం, 'నందకాయ' అన్నమ గాయత్రి, 'మద్వదీయ' అన్నమయ్య గురుస్తుతితో ప్రారంభించారు. అనంతరం 'సత్య కీర్తి నృత్యధామం' గురువు బాలాజీ కుమార్ దొడ్డ, శిష్య బృందం 'గిర్వాణి, వేద, శ్రీనిక, దుర్గా, వన్షిక' సంయుక్తంగా అన్నమయ్య సమేత స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామికి కొలువైతివా, జైతి స్వరనం దశావతారం, రామాయణ శబ్దం, శారదాంబ, భామాకలాపం, కులుకక నడవరో' అనే ప్రఖ్యాత సంకీర్తనలకు నృత్య ప్రదర్శనతో తమ ప్రతిభతో అందరినీ అలరించగా అనంతరం పి.మనస్విని స్వామి వారికి 'శ్రీ విష్ణురాజం భజే, వాడే వేంకటాద్రి, నరసింహ మామవ, తెలిసితే మోక్షం, అలిమేలు మంగ, రావయ్యా భద్రాచల, పాహి పాహిమాం' అనే సంకీర్తనలతో అన్నమ స్వరార్చన ఘనంగా నివేదించింది. వీరికి వయోలిన్ మీద వినయ్, తబలా పైనోవా వాయిద్య సహకారం అందించారు. తదనంతరం సంస్థ అధ్యక్షుడు డా.శోభారాజు కళాకారులని శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. చివరిగా అన్నమయ్య సమేత వేంకటేశ్వర స్వామి వారికి అంగనలీరే మంగళ హారతి ఇచ్చి ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.

ముగిసిన సమ్మర్ ఆర్ట్ క్యాంపు


నృత్య రూపకం చేస్తున్న విద్యార్థినులు

మాదాపూర్, మే 18(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ శిల్పారామంలో సమ్మర్ ఆర్ట్ క్యాంపు ముగింపు ఉత్సవం ఎత్నిక్ హాల్‌లో శనివారం జరిగింది. పదిహేను రోజుల నుంచి శిల్పారామం ఆర్టిసన్స్ మధుబని పేయింటింగ్, మట్టితో కుండలు చేయడం, పెన్సిల్ స్కెచ్, మండల పేయింటింగ్, లిప్పన్ ఆర్ట్ గవ్వలతో బొమ్మలు చేయడం, ట్రైబల్ పేయింటింగ్ వాటిలో పిల్లలకి పెద్దలకి శిక్షణ ఇచ్చారు. 92 మందికి శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు ప్రశంస పత్రాలు ఇచ్చి ప్రోత్సహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కలర్స్ అఫ్ డాన్స్ ఎస్ఎస్ ఎల్ ప్రవీణ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. అంబ పరాకు, పూర్వరంగం, వినాయక కౌతం, తాండవ నృత్య కరి, నమశివాయతే, ఆనంద నర్తన గణపతిమ్, చేరి యశోదకు, అచ్యుతం కేశవం, హిందువుల తిల్లాన, బృందావన నిలయేహ్, రామచంద్ర కృపాలు, మంగళం అంశాలను అక్షిత, అలివేణి, శివలక్ష్మి, శాన్వి, అనన్య, కళ్యాణి, లావణ్య, ఆశ్రీత, శ్రీపాద, సహస్ర, మోక్షిత, జాహ్నవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

'రోడ్లపై నీరు నిలువకుండా చర్యలు తీసుకోండి'

గచ్చిబౌలి, మే 18 (ఆంధ్రజ్యోతి): వర్షా కాలంలో రోడ్లపై నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శనివారం జోనల్ కార్యాలయంలో వెస్ట్‌జోన్ పరిధిలో గల సర్కిళ్ల అధికారులు, మెట్రో వాటర్, విద్యుత్ ఆర్ అండ్ బీ, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

వైభవంగా వాసవీ కన్యకాపరమేశ్వరి జయంత్యుత్సవం


మహా ఊరేగింపునకు స్వాగతం పలుకుతున్న సంఘం ప్రతినిధులు

ఖైరతాబాద్, మే 18(ఆంధ్రజ్యోతి): వాసవీ కన్యకాపరమేశ్వరి మాత జయంత్యుత్సవం ఖైరతాబాద్‌లో వైభవంగా నిర్వహించారు. ఉదయం అభిషేకం అనంతరం 108 కలశాలతో ఖైరతాబాద్ గణపతి ప్రాంగణం నుంచి కార్యస్థలమైన వాసవీ సేవా కేంద్రం వరకు ఊరేగింపు జరిగింది. రాత్రి సమయంలో వాసవీ మాత ఉత్సవ మూర్తిని వాసవీ మాత ఆలయం నుంచి హుస్సేన్ సాగర్ వరకు జరిగింది. ఖైరతాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపునకు ఘన స్వాగతం పలికారు. ఇందులో ప్రతినిధులు సరాబు లక్ష్మణ్‌గుప్తా, కొల్చూరు రమే ష్, కటకం శివకుబమార్ గుప్తా, నాచం ప్రభాకర్, ఖైరతాబాద్ అధ్యక్షుడు దేవరశెట్టి వీరేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బెలిదె రాజు గుప్త, కోశాధికారి మిర్యాల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ వైద్యులకు అభినందనలు

హైదరాబాద్ సిటీ, మే 18(ఆంధ్రజ్యోతి): మెడికల్ సైన్సెస్‌లో నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఎన్‌బీఈఎంఎస్) 22వ కాన్వకేషన్ కోసం గోల్డ్ మెడల్స్ అందుకున్న నిమ్స్ వైద్యులను డైరెక్టర్ బీరప్ప అభినందించారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో వారం రోజుల క్రితం జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ వైద్యులను డాక్టర్ బీరప్ప శుక్రవారం అభినందించారు. ఈ ప్రోత్సాహంతో వైద్య రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గోల్డ్ మెడల్స్ అందుకున్న వారిలో నిమ్స్ రుమటాలజీ, క్లినికల్ ఇమ్యునాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అమృత గోపాలన్, నిమ్స్‌లో ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం డాక్టర్ శరత్ చంద్ర ఉప్పలూరి, ఇమ్యునో హిమటాలజీ, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ విభాగం డాక్టర్ సీహెచ్ వినయ్ కుమార్ ఉన్నారు. వీరిని డీన్ ప్రొఫెసర్ లీజా రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ఎన్ సత్యనారాయణ, సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు అభినందించారు.


హరితిలక్‌సింగ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎంపీ ఆర్. కృష్ణయ్య

ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి: ఆర్.కృష్ణయ్య

బర్కత్‌పుర, మే 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. కార్పొరేట్ కాలేజీలు, పాఠశాలలు ఫీజులు, డొనేషన్ల రూపంలో లక్షలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నానా ఇబ్బందులు పెడుతున్నారని వాటిని ప్రభుత్వం కట్టడి చేయాలని ఆయన కోరారు. శనివారం అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన హరితిలక్‌సింగ్‌ను బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ ఉపాధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ నగరంతో పాటు జిల్లాలకు కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలు విస్తరించాయని అక్రమంగా డొనేషన్లు, ఫీజులు వసూలు చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కాలేజీలు ప్రభుత్వ నియమ నిబంధనలకు తూట్లుపొడిచి ఇష్టం వచ్చినట్లు కాలేజీలను ఏర్పాటు చేస్తున్నారని వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

బోనం కాంప్లెక్స్‌లోని వ్యర్థాలను తొలగించాలి

- దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అమీర్‌పేట, మే 18(ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ ఆలయం బోనం కాంప్లెక్ ఆవరణలో దుర్వాసన అనే శీర్షిక శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైంది. ఈ కథనానికి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ స్పందించారు. శనివారం అసిస్టెంట్ కమిషనర్ డి.క్రిష్ణ ఒక ప్రకటనలో వ్యర్థాల తొలగింపునకు సంబంధించి వివరణ ఇచ్చారు. ఎల్లమ్మ పోచమ్మ దేవాలయానికి సంబంధించిన బోనాల కాంప్లెక్స్‌లోని గొర్రెల కసరు, చెత్తను గతంలో జీహెచ్ఎంసీ వాహనంలో తీసుకెళ్లేవారని, కొద్ది కాలం క్రితం ఈ పనులను ప్రైవేట్ కాంట్రాక్ట్ వ్యక్తులకు అప్పగించారని పేర్కొన్నారు. అప్పటి నుంచి నిత్యం చెత్త తొలగింపునకు రావడం లేదన్నారు. ఈ విషయమై దేవస్థానం నుంచి నిత్యం జీహెచ్ఎంసీ అధికారులకు, పనులు అప్పగించిన ప్రైవేట్ కాంట్రాక్టర్‌ను ఫోన్‌లో సంప్రదించి వ్యర్థాలు రోజురోజూ తీసివేయాలని కోరడం జరుగుతోందన్నారు. కాగా వారు సక్రమంగా రావడం లేదు. 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన వార్తను చూసి తక్షణమే జీహెచ్ఎంసీ, కాంట్రాక్టర్ సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని ఆదేశించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. కాగా శనివారం ఉదయమే జీహెచ్ఎంసీ వాహనం వచ్చి వ్యర్థాలను తొలగించడం గమనర్హం.

ఆంధ్రజ్యోతికి అభినందనలు

బోనం కాంప్లెక్స్ ఆవరణలో దుర్వాసన అనే శీర్షికతో శనివారం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి స్థానికులు, భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. దీర్ఘకాలంగా నెలకొన్న ఈ సమస్యకు పరిష్కారం దొరకడంతో 'ఆంధ్రజ్యోతి'కి అభినందనలు తెలిపారు. ఇలాంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

నకిలీ డాక్యుమెంట్‌తో ప్లాట్ రిజిస్ట్రేషన్

- నిందితుడి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

వనస్థలిపురం, మే 18(ఆంధ్రజ్యోతి): నకిలీ డాక్యుమెంట్ సృష్టించి ప్లాట్ తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బషీర్‌బాగ్‌కు చెందిన ఎం.రవీందర్ రెడ్డి సాహెబ్‌నగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 57/1 చింతలకుంటలో 2వేల గజాల ప్లాట్‌ను 2007లో బ్యాంక్ వేలం ద్వారా కొనుగోలు చేసి తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఉప్పల్ బస్‌డిపో సమీపంలోని ఫిర్జాదీగూడ గ్రామం బుద్ధనగర్‌కు చెందిన గవిని చెన్నారెడ్డి(70) నకిలీ పత్రాలు సృష్టించి రవీందర్‌రెడ్డి ప్లాట్‌ను తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అనంతరం ఆ ప్లాట్‌ను మరో వ్యక్తికి విక్రయించారు. రవీందర్‌రెడ్డి ఎన్నిసార్లు తన ప్లాట్ వద్దకు వెళ్లినా చెన్నారెడ్డి ప్లాట్‌లోనికి రాకుండా అడ్డుకున్నాడు. రవీందర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా, దర్యాప్తు చేపట్టి పోలీసులు నిందితుడు చెన్నారెడ్డిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. గతంలోనూ పలు స్టేషన్‌లలో చెన్నారెడ్డిపై కేసులు నమోదనట్టు పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

కవాడిగూడ, మే 18(ఆంధ్రజ్యోతి): పెయింటింగ్ పనికి వెళ్లి ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. కవాడిగూడ సోమప్పమఠంలో నివాసం ఉండే రత్నం (43) పెయింటర్. రత్నం మద్యానికి బానిస కావడంతో అతడి భార్య మూడు సంవత్సరాల క్రితమే పుట్టింటికి వెళ్లిపోయింది. రత్నం ఈనెల 4వ తేదీ పెయింటింగ్ పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో రత్నం కోసం చుట్టుపక్కల, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. రత్నం సోదరుడు యాదగిరి గాంధీనగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో 3.6 కిలోల వెండి వస్తువులు స్వాధీనం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 18(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఓ ప్రయాణికుడి నుంచి 3.6 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని రైల్వే డీఎస్పీ జావెద్, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ తెలిపారు. శనివారం సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రైల్వే ఎస్పీ సలీమా ఆదేశాల మేరకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జనరల్ చెకింగ్ చేస్తున్నామని తెలిపారు. శనివారం ఉదయం గుంటూరుకు చెందిన సిద్దబత్తుని రంగప్రసాద్ చిలకలూరిపేట్‌లో వెండి దుకాణ యజమాని. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం నంబరు 2లో సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో జనరల్ చెకింగ్‌లో భాగంగా ఓ వ్యక్తి బ్యాగును తనిఖీ చేసి 3.6కిలోల వెండి వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకుని జీఆర్‌పీ పోలీసస్టేషన్‌కు తీసుకెళ్లి విచారించాగా చగా పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో ఈ వస్తువులను సీజ్ చేసి ఇన్‌కంట్యాక్స్ అధికారులకు అప్పగించామని చెప్పారు.

గ్రేటర్ రోడ్లపై ఆర్టీసీ డ్రైవర్లు రయ్‌రయ్

- ర్యాష్ డ్రైవింగ్‌తో వాహనదారులను హడలెత్తిస్తున్న వైనం
- ఉదయం, రాత్రి వేళల్లో అతివేగంగా దూసుకెళ్తున్న బస్సులు
- సిబ్బంది పనితీరుపై ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలకు చర్యలు



హైదరాబాద్‌సిటీ, మే 18 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ రోడ్లపై కొందరు ఆర్టీసీ బస్సు డ్రైవర్లు ర్యాష్ డ్రైవింగ్‌తో దూసుకుపోతూ వాహనదారులను హడలెత్తిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, రాత్రి వేళల్లో ప్రధాన రహదారులపై ర్యాష్ డ్రైవింగ్‌తో బస్సులు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ప్రయాణికులు బస్సులు దిగకముందే బస్సులు ముందుకు కదలడంతో బస్సుల నుంచి దిగలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్, బస్టాపుల వద్ద అతివేగంగా బస్సులు నడుపుతుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రేటర్‌జోన్‌లో ఆర్టీసీ 2,800 బస్సులతో రోజూ 30 వేల బస్సు ట్రిప్పులు నడుపుతోంది. ప్రధాన రహదారులపై ఉదయం ట్రాఫిక్ తక్కువగా ఉండటంతో కొందరు డ్రైవర్లు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆపకుండా వెళ్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రద్దీ సమయాల్లో బస్టాపుల్లో బస్సులు ఆపకుండా రోడ్ల మధ్యలో నిలపడం వల్ల వెనుకవచ్చే వాహనదారులు బస్సులకు తాకి ప్రమాదాలకు గురవుతున్నారు. గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మియాపూర్, జూబ్లీహిల్స్, ఉప్పల్, ఈసీఐఎల్, కొండాపూర్, జీడిమెట్లతోపాటు శివారు ప్రాంతాల్లో ఉదయం వేళల్లో కొందరు డ్రైవర్లు అతివేగంగా బస్సులు నడుపుతున్నారంటూ ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కాగా ర్యాష్ డ్రైవింగ్‌కు సంబంధించిన ఫిర్యాదులను ఆర్టీసీ సీరియస్‌గా పరిగణిస్తుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రయాణికులకు అందిస్తున్న సేవలపై ఈడీ స్థాయి అధికారులతోపాటు డిపో మేనేజర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించేలా ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. బస్టాప్‌లో బస్సులు నిలపకపోయినా, వేగంగా బస్సులు నడిపినా బస్సు నంబర్, సమయపాలన వివరాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.



శారీరక బలహీనత ఉన్నవారికి అందజేసే పరికరాలను పరిశీలిస్తున్న జంపన

శారీరక బలహీనత ఉన్నవారి కోసం వైద్య శిబిరం

బోయినపల్లి, మే 18 (ఆంధ్రజ్యోతి): శారీరక బలహీనత ఉన్న వ్యక్తులకు ఉచిత పరీక్షా శిబిరంతో పాటు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం గొప్ప విషయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మొబిలిటి ఇండియా సహకారంతో మొదటిసారిగా శారీరక బలహీనత ఉన్న వ్యక్తుల కోసం ఉచిత వైద్య పరీక్ష శిబిరం, అవగాహన కార్యక్రమం శనివారం బోయినపల్లి న్యూసిటీ కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ ఈ ఉచిత శిబిరం ద్వారా శారీరక బలహీనత ఉన్న వ్యక్తులు పరీక్షలు చేయించుకుని సంబంధిత వైద్యుల సూచనల మేరకు వారికి అవసరమైన పరికరాలు ఉచితంగా పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో మొబిలిటీ ఇండియా బృందంతో పాటు చైర్మన్ సొమ్మ రాజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, జగన్నాథం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



బోయినపల్లి రామన్నకుంట చెరువులో నుంచి వ్యర్థాలను తొలగిస్తున్న కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది

రామన్నకుంట చెరువులో వ్యర్థాల తొలగింపు

బోయినపల్లి, మే 18 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లి 6వ వార్డులో గల రామన్నకుంట చెరువులోకి వర్షపునీటితో పాటు ఎగువనున్న ఓల్డ్ బోయినపల్లి ప్రాంతం నుంచి మురుగునీరు వచ్చి చేరుతుంది. దీంతో రామన్నకుంట చెరువు చుట్టుపక్కల ఉన్న కాలనీలలోని ఇళ్లలో నీరువచ్చి చేరుతుంది. స్థానికుల ఫిర్యాదు మేరకు కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది శనివారం పూడికతీత వ్యర్థాల తొలగింపు పనులు ప్రారంభించారు. నీరు నాలాల ద్వారా సాఫీగా వెళ్లేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వర్షం పడినప్పుడు స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

సీతాఫల్‌మండి, బౌద్ధనగర్‌లో ఓ మోస్తరు వర్షం

బౌద్ధనగర్, మే 18(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో శనివారం సాయంత్రం ఓ మోస్తం వర్షం కురిసింది. శ్రీనివాసనగర్, చిలకలగూడ, మైలార్‌గడ్డ, నామాలగుండు, ఉప్పరబస్తీ, బ్రాహ్మణబస్తీ, వారాసిగూడ, ఎల్.నారాయణనగర్, న్యూఅశోక్‌నగర్, బౌద్ధనగర్, పార్శిగుట్ట తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. కొన్నిచోట్ల రోడ్లపై ఉన్న గుంతల్లో వర్షం నీరు చేరటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు.

తిరుమలగిరి ఇన్‌చార్జి ఆర్టీఓగా జైచందర్

తిరుమలగిరి మే 18 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి ఆర్టీఓ కార్యాలయం ఇన్‌చార్జిగా జైచందర్ బాధ్యతలు స్వీకరించారు. పూర్తిస్థాయి అధికారిగా పని చేసిన శ్రీనివాస్‌రెడ్డి గతనెలలో పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో కొద్ది రోజులు ఇన్‌చార్జిగా స్వామి బాధ్యతలు స్వీకరించారు. ఆయన సెలవులో విదేశాలకు వెళ్ళారు. ఉన్నతాధికారులు ఇన్‌చార్జిగా జైచందర్‌కు బాధ్యతలు అప్పగించారు.

నేడు రాఘవాచారి గాత్ర కచేరి

చిలకలగూడ, మే 18(ఆంధ్రజ్యోతి): త్యాగరాజ స్వామి జయంతిని పురస్కరించుకుని కీర్తన ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగీత కళారత్న రాఘవాచారి(హైదరాబాద్ బ్రదర్స్ ఫేమ్) కర్ణాటక గాత్రకచేరి నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మారేడుపల్లి, క్రిష్ణపురి కాలనీ, మీనాక్షి సుందరం హాల్‌లో ఆదివారం సాయంత్రం 7గంటలకు రాఘవాచారి గాత్ర కచేరి, వయోలిన్ గాయత్రి శివాని, మృదంగం జయభాస్కర్, ఘటం రమణమూర్తివాద్య సహకారం. ఐదు గంటలకి ఫౌండేషన్ విద్యార్థులతో గాత్ర, వాద్య ప్రదర్శలు నిర్వహిస్తున్నట్లు సంగీత ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

● జూన్ 5 నుంచి మాదిగ జన జాతర సభలు

పంజాగుట్ట, మే 18(ఆంధ్రజ్యోతి): మంద కృష్ణమాదిగ అంటున్నట్లు మాదిగలకు ఏడు శాతం కాదు, జనాభా దామాషా ప్రకారం 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మాదిగ సంఘాల జేఏసీ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ, మాదిగ సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మాదిగ జాతిని అప్రమత్తం చేసేందుకు జూన్ 5నుంచి ఉమ్మడి పది జిల్లాల్లో మాదిగ జన జాతర సభలు నిర్వహిస్తామని తెలిపారు. సమగ్ర కులగణన జరిపి, జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు జి.యాదయ్య, నర్సింగరావు, వి.చంద్రశేఖర్, బొంకూరి సురేందర్, మైన ఉపేందర్, ఎల్లేష్, కె.వంశీ, యాదన్న, జి.మల్లికార్జున్, డాక్టర్ వీరేందర్, యాదయ్య, సురేష్ పాల్గొన్నారు.

అంబేడ్కర్‌నగర్‌లో మురుగు కంపు

● రెండు నెలలుగా కొనసాగుతున్న పైప్‌లైన్ పనులు
● రోడ్లపైనే పారుతున్న డ్రైనేజీనీరు
● ఇబ్బందుల్లో వాహనదారులు, పాదచారులు

తిరుమలగిరి మే 18 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం వెరసి స్థానికులకు ప్రాణసంకటంగా మారింది. బొల్లారంలోని అంబేడ్కర్‌నగర్‌లో కొన్ని ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజీ పైప్‌లైన్‌లు దెబ్బతిని మురుగు పొంగి పొర్లడంతో స్థాకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే, అంబేడ్కర్ బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు దాదాపు రెండు నెలల క్రితం దాదాపు రూ.8లక్షల వ్యయంతో సదర్‌బజార్ నుంచి అంబేడ్కర్‌నగర్ వరకు నూతన పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. అయినా, ఇప్పటి వరకూ పైప్‌లైన్ పనులు పూర్తికాకపోవడంతో రోడ్డుపై మురుగు ప్రవహిస్తునే ఉంది. మురుగు నీరు, వ్యర్థాలు ప్రధాన రోడ్డుపై పారుతూ ముక్కుపుటలు అదిరేలా దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో రోడ్డుపై ప్రయాణించేందుకు పాదచారులు వాహనదారులు జంకుతున్నారు. టైఫాయిడ్, మలేరియా వంటి విషజ్వరాలు వాప్తిచెందే ప్రమాదం ఉందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం అంబేడ్కర్ నగర్‌వాసులు మురుగు సమస్య పరిష్కరించాలని ప్రధాన రోడ్డుపై ధర్నా చేశారు. వెంటనే కంటోన్మెంట్ అధికారులు స్పందించాలని వారు డిమాండ్ చేశారు.



రోడ్డుపై పారుతున్న ముగురు

ఇంకా నిర్మాణం పూర్తి కాలేదు

సదర్‌బజార్ నుంచి మొదలుకుని అంబేడ్కర్‌నగర్ వరకు డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించాం. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పనులు పూర్తి కాలేదు. అంబేడ్కర్ నగర్ వద్ద ఇంకా అవుట్‌లెట్ కనెక్ట్ చేయలేదు. కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తాం. స్థానికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

\- క్రిష్ణకాంత్, ఇంజనీర్

తొలి తెలంగాణ ఉద్యమకారుల జీవితాల గ్రంథస్తం

● ప్రొఫెసర్ ననుమాసస్వామి

బౌద్ధనగర్, మే 18(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రసాధన కోసం జరిగిన పోరాటంలో అమరులైన వీరులు, జైలుపాలైన యోధుల, అంగవైకల్యం పొందిన వారి త్యాగాలు చరిత్రకెక్కలేదని, ఆ త్యాగధనుల జీవితాలే తొలి తెలంగాణ ఉద్యమ చరిత్రకు జీవం పోశాయని హైకోర్టు న్యాయవాది, ప్రొఫెసర్ ననుమాస స్వామి అన్నారు. శనివారం సీతాఫల్‌మండిలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మరుగున పడిన యోధులను సమావేశపరిచి వారి ఉద్యమజీవితాలను గ్రంథస్తం చేస్తున్నామని తెలిపారు. తాను పీడీ యాక్ట్, కోర్టు ద్వారా అరెస్టయిన 2,100మంది ఉద్యమకారుల సర్టిఫికెట్లు సేకరించి ప్రభుత్వానికి అందజేశానని తెలిపారు. వీరికి తెలంగాణ రాష్ట్రం అందించే పింఛన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వం అందించే సైనిక సన్మాన్ పింఛన్ వర్తిస్తుందని, ఉద్యమకారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. 1968-69లో అరెస్ట్ అయి రెండేళ్ల జైలు జీవితం గడిపిన జనగాం జిల్లాకు చెందిన అడెపు వెంకయ్య అనుమల రామయ్య, బి.ఇన్నారెడ్డి ఉపేందర్‌ను తాను కలిసి ఇంటర్వ్యూ చేశానని తెలిపారు. జూన్ 2న నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తొలి తెలంగాణ పోరాట యోధులను ఒక్కతాటిపైకి తీసుకువస్తున్నామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ననుమాస స్వామి

గ్రేటర్ రోడ్లపై ఆర్టీసీ డ్రైవర్లు రయ్‌రయ్

● ర్యాష్ డ్రైవింగ్‌తో వాహనదారులను హడలెత్తిస్తున్న వైనం
● ఉదయం, రాత్రి వేళల్లో అతివేగంగా దూసుకెళ్తున్న బస్సులు
● సిబ్బంది పనితీరుపై ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలకు చర్యలు



హైదరాబాద్‌సిటీ, మే 18 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ రోడ్లపై కొందరు ఆర్టీసీ బస్సు డ్రైవర్లు ర్యాష్ డ్రైవింగ్‌తో దూసుకుపోతూ వాహనదారులను హడలెత్తిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, రాత్రి వేళల్లో ప్రధాన రహదారులపై ర్యాష్ డ్రైవింగ్‌తో బస్సులు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ప్రయాణికులు బస్సులు దిగకముందే బస్సులు ముందుకు కదలడంతో బస్సుల నుంచి దిగలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్, బస్టాపుల వద్ద అతివేగంగా బస్సులు నడుపుతుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

గ్రేటర్‌జోన్‌లో ఆర్టీసీ 2,800 బస్సులతో రోజూ 30 వేల బస్సు ట్రిప్పులు నడుపుతోంది. ప్రధాన రహదారులపై ఉదయం ట్రాఫిక్ తక్కువగా ఉండటంతో కొందరు డ్రైవర్లు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆపకుండా వెళ్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రద్దీ సమయాల్లో బస్టాపుల్లో బస్సులు ఆపకుండా రోడ్ల మధ్యలో నిలపడం వల్ల వెనుక వచ్చే వాహనదారులు బస్సులకు తాకి ప్రమాదాలకు గురవుతున్నారు. గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మియాపూర్, జూబ్లీహిల్స్, ఉప్పల్, ఈసీఐఎల్, కొండాపూర్, జీడిమెట్లతోపాటు శివారు ప్రాంతాల్లో ఉదయం వేళల్లో కొందరు డ్రైవర్లు అతివేగంగా బస్సులు నడుపుతున్నారంటూ ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కాగా ర్యాష్ డ్రైవింగ్‌కు సంబంధించిన ఫిర్యాదులను ఆర్టీసీ సీరియస్‌గా పరిగణిస్తుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రయాణికులకు అందిస్తున్న సేవలపై ఈడీ స్థాయి అధికారులతోపాటు డిపో మేనేజర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించేలా ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. బస్టాప్‌లో బస్సులు నిలపకపోయినా, వేగంగా బస్సులు నడిపినా బస్సు నంబర్, సమయపాలన వివరాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

● జూన్ 15న చలో సచివాలయం

పంజాగుట్ట, మే 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి, జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జనసభ, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వివిధ ప్రజా, కుల, విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. ఈనెల 22న జిల్లా కేంద్రాల్లో నిరసనలు, సదస్సులు, రౌండ్‌టేబుల్ సమావేశాలు, 25న తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, సర్పంచ్, ఎంపీపీ, జెడ్పీటీసీలకు వినతిపత్రాలు ఇస్తామని, జూన్ 8న చలో ఇందిరా పార్కు. బీసీల మహాధర్నా, జూన్ 15న చలో సచివాలయం, అమరవీరుల స్థూపం నుంచి లక్షలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బీసీ సమాజ్ రాష్ట్రఅధ్యక్షుడు సంగెం సూర్యారావు, మున్నూరుకాపు సంఘం నాయకులు పురుషోత్తం పటేల్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓయూ వైస్ చాన్స్‌లర్‌గా మాదిగ సామాజికవర్గం వ్యక్తిని నియమించాలి



మాట్లాడుతున్న కొమ్ము శేఖర్

తార్నాక, మే 18 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీకి వైస్ చాన్స్‌లర్‌గా మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని నియమించాలని ఎంఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. మాదిగలకు అడ్మినిస్ట్రేటివ్ నియామకాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్‌ఎఫ్ విద్యార్థి నాయకులు శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము శేఖర్ మాట్లాడుతూ.. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీకి ఇప్పటివరకు ఒక్క మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి వీసీ కాకపోవడం దారుణమని, గత ప్రభుత్వాలు మాదిగల పట్ల అణిచివేత దోరణితో వ్యవహరించాయని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని నియమించడంతో పాటు, ఉస్మానియా యూనివర్సిటీకి, జేఎన్టీయూ వర్సిటికి వీసీలుగా మాదిగలను నియమించి సామాజిక న్యాయాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ ఓయూ అధ్యక్షుడు మందరాజు మాదిగ, గుండాల రవితేజ, బొల్లికొండ వేణు, కొల హరీష్, సంతోష్, రవి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



షబానాభాను

బౌద్ధనగర్, మే 18(ఆంధ్రజ్యోతి): మహిళ అదృశ్యమైంది. వారాసిగూడ అడ్మిన్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. పార్శిగుట్ట సంజీవపురానికి చెందిన షబానాభాను(40) ఈ నెల 16న ఉదయం టిఫిన్ కోసం బయటకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ ఉండటం, ఎక్కడ వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో తనతల్లి కనిపించటం లేదని కుమార్తె హరామేరా సదియా శుక్రవారం రాత్రి వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో 3.6 కిలోల వెండి వస్తువులు స్వాధీనం



సిల్వర్ వస్తువులను చూపిస్తున్న రైల్వే డీఎస్పీ జావెద్, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 18 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఓ ప్రయాణికుడి నుంచి 3.6 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని రైల్వే డీఎస్పీ జావెద్, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ తెలిపారు. శనివారం సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రైల్వే ఎస్పీ సలీమా ఆదేశాల మేరకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జనరల్ చెకింగ్ చేస్తున్నామని తెలిపారు. శనివారం ఉదయం గుంటూరుకు చెందిన సిద్దబత్తుని రంగప్రసాద్ చిలకలూరిపేట్‌లో వెండి దుకాణ యజమాని. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం నంబరు 2లో సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో జనరల్ చెకింగ్‌లో భాగంగా ఓ వ్యక్తి బ్యాగును తనిఖీ చేసి 3.6 కిలోల వెండి వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకుని జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించాగాచగా పొంతన లేని సమాదానాలు ఇవ్వడంతో ఈ వస్తువులను సీజ్ చేసి ఇన్‌కంట్యాక్స్ అధికారులకు అప్పగించామని చెప్పారు. రంగప్రసాద్ సికింద్రాబాద్ నుంచి గుంటూరుకు ఇంటర్ సిటీ రైలులో వెళ్లేందుకు వచ్చాడని తెలిపారు.

ప్రయాణికులకు బ్యాగుల అప్పగింత



ప్రయాణికులకు బ్యాగును అప్పగిస్తున్న ఆర్పీఎఫ్ పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 18 (ఆంధ్రజ్యోతి): వరంగల్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు మంచినీటి కోసమని దిగగా రైలు వెళ్లిపోయింది. బాధితుల ఫిర్యాదు మేరకు రైల్‌లో ఉన్న బ్యాగులను స్వాధీనం చేసుకుని శనివారం సాయంత్రం వారికి అందజేశామని సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎంవీరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ రవీంద్రనగర్‌కు చెందిన గణేష్ సర్దార్ తన స్నేహితుడితో కలిసి ఆదిలాబాద్ నుంచి సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలులో శనివారం బయలుదేరారు. వరంగల్ రైల్వేస్టేషన్‌లో మంచినీళ్ల కోసమని ఇద్దరు ప్లాట్‌ఫాంపై దిగారు. ఈలోగా రైలు కదిలింది. దీంతో ఇద్దరూ రైలు ఎక్కలేకపోయారు. వెంటనే తన బ్యాగు రైలులో ఉందని వరంగల్ రైల్వేస్టేషన్ ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. వరంగల్ రైల్వేస్టేషన్ ఆర్పీఎఫ్ పోలీసులు సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఎస్సై ఎంవీ రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఎస్సై సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలులో బెర్తు నంబరు 39లో ఉన్న ప్రయాణికుల బ్యాగును ఎస్సై స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న ప్రయాణికులకు ఆర్పీఎఫ్ పోలీసులు బ్యాగును అప్పజెప్పారు.

బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో..

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 18 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో పోగొట్టుకున్న విలువైన వస్తువులతో కూడిన ట్రాలీ బ్యాగును ప్రయాణికుడికి ఆర్పీఎఫ్ పోలీసులు అప్పగించారు. నాంపల్లి ఆర్పీఎఫ్ సీఐ కల్పన తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన రాంచంద్రరావుకు చెందిన ట్రాలీ బ్యాగు శనివారం బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నం2లో కనిపించకపోవడంతో వెంటనే ఆర్పీఎఫ్ ఔట్‌పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు వెంటనే ఆర్పీఎఫ్ పోలీసులను వాకబు చేయగా ప్లాట్ ఫాంపై లభించిన ట్రాలీ బ్యాగు ప్రయాణికుడికి అప్పగించారు. బ్యాగులో రూ.1.60 లక్షల విలువ చేసే చిన్నపిల్లల బట్టలు, ల్యాప్‌టాప్, పవర్ బ్యాంక్, రెడ్‌మీ ఇయర్ బడ్స్‌లు ఉన్నాయని సీఐ తెలిపారు.

ప్రయాణికుడికి ప్రథమ చికిత్స చేసిన ఆర్పీఎఫ్ పోలీసులు



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 18 (ఆంధ్రజ్యోతి): బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో ఓ ప్రయాణికుడు తీవ్ర గాయాలతో పడి ఉండగా ఆర్పీఎఫ్ పోలీసులు అతనికి ప్రథమచికిత్స చేశారు. నాంపల్లి ఆర్పీఎఫ్ సీఐ కల్పన తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన రామకృష్ణ(26) శనివారం బేగంపేట్ రైల్వేస్టేషన్‌లో తీవ్రగాయాలతో పడి ఉండగా గమనించిన బేగంపేట్ ఆర్పీఎఫ్ ఔట్‌పోస్టు ఆర్పీఎఫ్ కానిస్టేబులు కవిత మరో కానిస్టేబుల్ కలిసి అతడి తలకు కట్టు కట్టారు. అనంతరం ఆస్పత్రికి పంపించారు.

ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి



బాలాలయంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు



అమ్మవారి కుంకుమార్చనలో భక్తులు



ఆర్యవైశ్య సంఘం తుకారాంగేట్ సంఘం కార్యాలయంలో పూజలు

రాంగోపాల్‌పేట్, మే 18 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఆవులమంద లోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి జయంతిని పురస్కరించుకొని ఉదయం అభిషేకం, అలంకారం, లక్షపుష్పార్చన, సామూహిక కుంకుమార్చన, మధ్యాహ్నం మహా హారతి, తీర్థప్రసాదాల వితరణ నిర్వహించారు. సాయంత్రం మేళతాళాల, మహిళా భక్తుల కోలాటాల నడుమ రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం రాత్రి అమ్మవారిని కీర్తిస్తూ నిర్వహించిన భజనలో భక్తి పాటలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. రాత్రి దీపోత్సవం, హారతి నిర్వహించారు. ఓ వైపు ఆలయ పునర్‌నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ అధ్యక్షుడు చందా బాలేందర్, కార్యదర్శి తమ్మి వెంకటేష్, కోశాధికారి మనుసాని శరత్‌బాబులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

అడ్డగుట్ట, మే 18(ఆంధ్రజ్యోతి): వాసవీ కన్యాకాపరమేశ్వరి జయంతి సందర్భంగా శనివారం ఆర్యవైశ్య సంఘం తుకారాంగేట్ సంఘం కార్యాలయంలో అమ్మవారి అభిషేకం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎస్.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీకాంత్, కోశాధికారి ఎస్.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు టి.వెంకటేష్, పీఆర్ఓ టి.లక్ష్మణ్, మాజీ అధ్యక్షుడు కె.గణేష్‌రావుతో పాటు సంఘం సీనియర్ సభ్యులు నూకల నర్సింగ్‌రావు, రాధకృష్ణ, శ్రీనివాస్, నాగబండి వెంకటేష్, పంతులు జోషి రఘు పాల్గొన్నారు.

మెట్టుగూడలో..

చిలకలగూడ, మే 18(ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మెట్టుగూడ అయ్యప్ప ఆలయంలో శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం అమ్మవారి ఊరేగింపు కనుల పండువగా నిర్వహించారు. సంఘం చైర్మన్ రమేష్, అధ్యక్షుడు బి.శ్రీదర్, కార్యదర్శి నరేందర్, కోశాధికారి వీరేశ్ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



మెట్టుగూడలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి పూజలో భక్తులు

రైల్వే ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం

● రూ. 10 లక్షలు కొల్లగొట్టిన నిందితుడు
● ఆటకట్టించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, మే 18(ఆంధ్రజ్యోతి): రైల్వే ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి పలువురు నిరుద్యోగుల నుంచి రూ. 10లక్షలు కాజేసిన నిందితున్ని నార్త్‌జోన్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిపెరుమాళ్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ యాప్రాల్‌కు చెందిన సూర్యదేవర అనిల్‌కుమార్ ఈజీమనీకి అలవాటుపడ్డాడు. చిన్ని చిన్ని మోసాలు చేసి నందికొట్కూరులో గతేడాది పోలీసులకు చిక్కాడు. ఆ తర్వాత బ్యాక్‌డోర్ ద్వారా రైల్వేలో, ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్టుమెంట్‌లలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించేవాడు. ఉద్యోగాలకు సంబంధించిన వివరాలన్నీ కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసేవాడు. అతని మాటలు నమ్మి వచ్చిన హేష్ హాస్సేన్ అనే యువకునికి ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేశాడు. ఆ తర్వాత దక్షిణ మధ్య రైల్వేలో రైల్‌టికెట్ ఎగ్జామినర్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 10లక్షలు వసూల్ చేశాడు. ఆ తర్వాత మరో వ్యక్తికి సాఫ్ట్‌వేర్ కంపెనీ కొనుగోలులో సహకరిస్తానని నమ్మించి రూ. 85వేలు తీసుకున్నాడు. బాధితుల నుంచి ఫిర్యాదు అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు గోపాలపురం పోలీసులతో కలిసి నిందితున్ని అరెస్టు చేశారు.